# నేడు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం వినియోగించుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి
- ఫిబ్రవరి 8న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** మున్సిపాలిటీల పరిధిలో ఓటరుగా నమోదై ఉండి, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న జిల్లా, ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆదివారం ఉదయం 10.00గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు

మిగతా 2 లో...



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం | 8 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 3





# మధిరలో కాంగ్రెస్ రోడ్ షోకు అపూర్వ స్పందన

- భట్టి విక్రమార్క రాకతో జనసంద్రంగా మారిన మధిర పట్టణం.

**మధిర, ప్రజా జ్యోతి** మధిర మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పాల్గొన్న రోడ్ షోకు పట్టణ ప్రజలు అపూర్వమైన స్పందన అందించారు.ఆయన రాకతో మధిర పట్టణం మొత్తం జనసంద్రంగా మారి పండుగ వాతావరణాన్ని తలపించింది. రోడ్ షో ప్రారంభమైన క్షణం నుంచే ప్రధాన రహదారులు ప్రజలతో కిటకిటలాడాయి.ప్రధాన జంక్షన్లు జనజాతరను తలపిస్తూ కాంగ్రెస్ అనుకూల నినాదాలతో మార్మోగాయి.ఎటు చూసినా ఉత్సాహం, భావోద్వేగాలు వెల్లివిరిశాయి.కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై రోడ్ షోకు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ జెండాలు రెపరెపలాడుతూ మధిర ప్రధాన రహదారులకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి.మహిళలు హారతులతో స్వాగతం పలుకగా, ఆడబిడ్డలు కోలాటాలతో ఆనందాన్ని పంచుకున్నారు. డప్పుల మోతలు,జనజేజేలు పట్టణాన్ని మార్మోగించాయి.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రోడ్ షో వెంట ప్రజలు బారులు తీరగా, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తామని ప్రజలు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు.ఈ రోడ్ షోతో మధిర మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జోరు స్పష్టంగా కనిపిస్తోందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



# అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టండి...

- కాంగ్రెస్ ప్రభుత్వం హయాం లోనే నిరుపేదల అభివృద్ధి

## - ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి ఫిబ్రవరి 7(ప్రజాజ్యోతి):** స్థానిక మున్సిపల్ ఎలక్షన్లో రోజురోజుకీ సమయం దగ్గర పడుతుండటంతో,శనివారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ పట్టణంలో అనేక వార్డులలో ప్రచారం చేశారు. వార్డులో కలియ తిరుగుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ,పర్యటన సాగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం అవుతుందని, ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై ఓటు వేసి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభివృద్ధి కోసం చూసుకునే పని ఉండదని

మిగతా 2 లో...

# వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ గెలుపు ఖాయం - వైరా ఎమ్మెల్యే

- కాంగ్రెస్ ని గెలిపిస్తే నిధులు వరద కురిపిస్తా..
- 3, 4, 7, 8,19, 18, 17 వార్డులు సునాయాసంగా కాంగ్రెస్ గెలుస్తాయి..



**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి :** వైరా మున్సిపాలిటీ పరిధి లోని 3, 4, 5, 7, 8, 19, 18, 17, వార్డులలో శనివారం వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ విస్తృతంగా పర్యటించి అభ్యర్థులతో కలిసి ఓటర్లను హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఓపెన్ టాప్ జీపులో తిరుగుతూ, ప్రజలకు అభివాదం చేస్తూ కాంగ్రెస్ కి పట్టం కట్టాలని అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరిని పలకరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మున్సిపాలిటీకి అధిక నిధులు తెస్తానని,

మిగతా 2 లో...

# సింగరేణి గ్రామంలో సీసీ రోడ్ల పండుగ

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో సిసి రోడ్లు.
- సీసీ రోడ్లను నాణ్యతతో పూర్తి చేస్తున్న కాంట్రాక్టర్లకు గ్రామస్తులు అభినందనలు.



**కారేపల్లి, ఫిబ్రవరి 7, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవతో సింగరేణి గ్రామంలో గ్రామాభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రూ.2 కోట్లు 60 లక్షల వ్యయంతో గ్రామం లోని ప్రతి గల్లిని సీసీ రోడ్లతో అభివృద్ధి చేస్తున్నారు. గతంలో దుమ్ము,గుంతలతో ఇబ్బందులు పడిన ప్రజలకు ఇప్పుడు సౌకర్యవంతమై సీసీ రోడ్లు అందుబాటులోకి వచ్చాయి. ఆలయాలు, పాఠశాలలకు, వివిధ ప్రాంగణాలకు వెళ్లే ముఖ్యమైన మార్గాల్లో కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్థానిక సర్పంచ్ మేదరి టోని ప్రత్యేక చొరవతో కాంట్రాక్టర్ల సహకారంతో రోడ్డు పనులు చేపట్టారు. విద్యార్థులు, భక్తులు, గ్రామస్తులకు ఉపయోగకరంగా మారుతున్నాయి. గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు, సర్పంచ్ కు, పనులను నాణ్యతతో పూర్తి చేస్తున్న కాంట్రాక్టర్లకు గ్రామస్తులు అభినందనలు తెలియజేస్తున్నారు

## అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టండి... ఎమ్మెల్యే రాగమయి



(మొదటి పేజీ తరువాయి...)

కార్యకర్తలతోటి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీకి తప్ప వేరే పార్టీకి ఓటు వేస్తే ఉపయోగ కూడా ఉండదని, అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టాలని వివరించారు. కాంగ్రెస్ ఏర్పడిన తక్కువ కాలంలోనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందించిన ఘనత కాంగ్రెస్కే దక్కిందని తెలిపారు.16,18,19,21 వార్డులలో అభ్యర్థులు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, దూదిపాళ్ళ రాంబాబు, పరసా మానస, కర్నాటి విజయ్ కుమారి, మందపాటి ప్రభాకర్ రెడ్డి అభ్యర్థులతో ప్రచారం చేశారు. ఆయా బజార్లో తిరుగుతూ అందరిని పలకరిస్తూ మన గుర్తు హస్తం దానిపైన ఓటు వేయాలని ప్లగ్ కార్డ్ లు చూపించుకుంటూ,ప్రచారం సాగించారు. ఈనెల 11 న జరగనున్నమున్సిపాలిటీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ కాంగ్రెస్ పార్టీకే రావాలని తెలిపారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు, వైఎస్ఆర్సిపి నాయకులు, అభిమానులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఉన్నారు.

## నేడు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం వినియోగించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

మునిసిపాలిటీల పరిధిలో కేటాయించిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు.ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఖమ్మం రూరల్ ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ హాల్ లో, మధిర మున్సిపాలిటీలో మధిర ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ హాల్ లో, కల్లూరు మున్సిపాలిటీలో కల్లూరు జిహెచ్ఎస్ లో, వైరా మున్సిపాలిటీలో వైరా తహసీల్దార్ కార్యాలయంలో, సత్తుపల్లి మున్సిపాలిటీలో సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ లు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.ఆయా మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు తమకు కేటాయించిన కేంద్రాలలో తప్పనిసరిగా హాజరై పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత శాఖాధికారులు ఈ సమాచారాన్ని తమ శాఖ సిబ్బందికి అత్యవసరంగా తెలియజేయాలని జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ గెలుపు ఖాయం - వైరా ఎమ్మెల్యే





(మొదటి పేజీ తరువాయి...)

నిధుల వరద కురిపిస్తానని అన్నారు. మున్సిపాలిటీని అత్యంత ఆధునికరించి, అభివృద్ధి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించి, వాళ్ళ ఆత్మ గౌరవాన్ని కాపాడింది అన్నారు. పేదలకు ఉచిత కరెంటు క ల్పించిందని గుర్తు చేశారు. ప్రభుత్వం చేపట్టిన అనేక పథకాలను ప్రజలకు వివరించారు వైరా మున్సిపాలిటీలో 500 ఇల్లు ఇండ్లు ఇచ్చానని ఎన్నికల అయిపోయిన తర్వాత, మరో 500 ఇళ్లు ఇస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా 19 18 వార్డులో వందలాదిమంది పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు, ఆయా అవా ర్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు అభ్యర్థులు మాట్లా డు తూ తమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు. ప్రజలు ఆశీర్వదిస్తే వార్డులను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకా రంతో అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం పార్టీ సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మిత్రపక్షాల అభ్యర్థుల గెలుపుతోనే మధిర మున్సిపల్ అభివృద్ధి

- రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు జరిగిన మేలు శూన్యం
- సుత్తి కొడవలి, నక్షత్రం గుర్తు ఓటేసి కస్తూరి బాయి గారిని గెలిపించండి
- 9 వార్డు మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో సీపీఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్



**మధిర ప్రజా జ్యోతి:** మున్సిపాలిటీ లో బిఆర్ఎస్ సిపిఎం– సిపిఐ మిత్రపక్షాల అభ్యర్థుల గెలుపుతోనే అభివృద్ధి జరుగుతుందని సీపీఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ గారు పేర్కొన్నారు. శనివారం నాడు సాయంత్రం టిఆర్ఎస్ సిపిఐ, పార్టీలు బలపరిచిన 9వ వార్డు సీపీఎం పార్టీ అభ్యర్ది మస్తే భక్తి కస్తూరి బాయి గారి ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న ఆయన సుత్తి కొడవలి, నక్షత్రం గుర్తు పై ఓటేసి మంచి మెజారిటీ తో కస్తూరి బాయి గారిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ళ కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలకు జరిగిన మేలు శూన్యం అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు అమలు సాధ్యం కాని ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయకుండా అన్ని వర్గాల వారిని మోసం చేశారని విమర్శించారు.కార్యక్రమం లో సీపీఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల్ రావు గారు, బిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు రావూరి శ్రీనివాస రావు, కనుమూరి వెంకటేశ్వరరావు, సత్యనారణాయరెడ్డి, సీపీఎం నాయకులు పాపినేని రామ నరసయ్య , తాళ్లూరి ఆంజనేయులు దిరిశాల జగన్మోహన్ రావు వినోద గమీరాఖాన్ తదితరులు పాల్గన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ - 2843 యూనియన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమం

- పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత
- మొక్కలు నాటిన టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ 2843 ప్రెస్ క్లబ్ బృందం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి కనీస బాధ్యత అని, వనజీవి రామయ్య స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ – 2843 యూనియన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని అర్బన్ పార్క్ (వేలుగుమట్ల)లో టిడబ్ల్యూజేఎఫ్ హెచ్2843 ప్రెస్ క్లబ్ అధ్యక్షతన ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథుల రాక – వన ప్రేమికుల సందడి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫారెస్ట్ అధికారులు సిబ్బంది.యూనియన్ బాధ్యులు సభ్యులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.టిడబ్ల్యూజేఎఫ్ హెచ్–2843 జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అరవపల్లి నాగేష్ ముఖ్య ఆహ్వానం పలికారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రకృతి ప్రసాదించిన గొప్ప వరం మొక్క లనికొని యాడారు.ప్రాణవాయువు మొక్కలు కేవలం ఆక్సిజన్ ఇవ్వడమే కాకుండా, భూతాపాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షిస్తాయని తెలిపారు. వర్షాలు అడవులు,చెట్లు సమృద్ధిగా ఉంటేనే సరైన సమయంలో వర్షాలు కురుస్తాయని, తద్వారా వ్యవసాయం బాగుంటుందని గుర్తుచేశారు.వనజీవి స్ఫూర్తి: పద్మశ్రీ అవార్డు గ్రహీత, కోటి మొక్కల ప్రదాత వనజీవి రామయ్య గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టానని ఆయన వివరించారు.ప్రభుత్వానికి విన్నపం: మున్సిపల్ అధికారులు భవన నిర్మాణాలకు ప్లానింగ్ ఇచ్చే సమయంలో ,కనీసం ఒకటి లేదా రెండు గజాల స్థలాన్ని మొక్కల కోసం కేటాయించాలనే నిబంధన పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రెస్ క్లబ్అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమన్నారు. ఎన్నో ఏళ్లుగా నడుస్తున్న పెద్ద పెద్ద యూనియన్ నాయకులు కూడా చేయని ఆలోచనను శ్రీనివాస్ చేసి చూపించారని, సామాజిక బాధ్యత గల విలేకరిగా ఆయన అందరికీ ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు.ప్రాముఖ్యతను వివరించిన ప్రధాన కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ మాట్లాడుతూ,వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చే క్రమంలో ఇంజనీర్లు, ప్లానర్లు ప్లాట్లు చేసేటప్పుడు చెట్లను నరికివేయడం రోడ్డు విస్తరణ పనులు చేసినప్పుడు కూడా చెట్లను తొలగించడం బాధాకరమని, ఆ స్థానంలో తిరిగి మొక్కలు నాటేలా ప్లానింగ్ ఉండాలని సూచించారు.ప్రతి మనిషి తమ ఇంట్లో జరిగే పుట్టినరోజులు, పెళ్లిళ్లు వంటి శుభకార్యాల సందర్భంగా ఒక మొక్క నాటే సంప్రదాయాన్ని మొదలుపెట్టాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన జిల్లా నాయకులకు, తోటి విలేకరులకు, సహకరించిన అధికారులకు అంతోటి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాత్రికేయులు పాల్గొని, తాము నాటిన మొక్కలను సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ లో వివాహ దినోత్సవ సందర్భంగా యూనియన్ నాయకులు విలేకరులు కమిటీ సభ్యుల మధ్య కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజే హెచ్ 2843 జిల్లా కోశాధికారి ఆరోపణ నగేష్ ఖమ్మం జిల్లా మీడియా ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్ టీబీజేఏ జిల్లా కోశాధికారి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు వెలుగోటి వెంకట్ నగర అధ్యక్షులు గంటల కుమార్ పట్టణ ఉపాధ్యక్షులు రాకేష్ ప్రెస్ క్లబ్ కార్యదర్శి మల్లెల శిల్ప, పట్టణ సహాయ కార్యదర్శి చెన్నం శెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్ పోయెలబోయిన శ్రీను, కొండ శ్రీనివాస్, షేక్ మీరా, సునీత, తేళ్ల శ్రీనివాస రావు, పాగ యోనా తదితరులు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మేకల జ్ఞానేశ్వరికి రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి

- **రాష్ట్ర స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్షలో ఖమ్మం జిల్లా విద్యార్థినీ మేకల జ్ఞానేశ్వరికి ద్వితీయ బహుమతి**



**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)**

శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర స్థాయి లో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించబడిన సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ లో (స్టేట్ లెవెల్) ఖమ్మం జిల్లా ,పీఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ జల్లేపల్లి విద్యార్థినీ మేకల జ్ఞానేశ్వరి ద్వీతీయ బహుమతి సాధించినది. ఆమెకు ట్రోఫీ ప్రశంసా పత్రం మరియు 3000/ రూపాయల నగదు బహుమతి ని రాష్ట్ర ఫోరం అధ్యక్షులు శ్రీ రథంగపాణి రెడ్డి మరియు దాతలు నక్క శ్రీనివాసయాదవ్ గార్ల నుండి స్వీకరించింది. రాష్ట్ర స్థాయి లో రెండవ బహుమతి సాధించి, ఖమ్మం జిల్లా, మరియు జల్లేపల్లి పాఠశాల ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో చాటినందుకు విద్యార్థినీ జ్ఞానేశ్వరిని మరియు విద్యార్థినిని తీర్చిదిద్దిన సోషల్ స్టడీస్ టీచర్స్ మరికంటి సురేష్, చామకూరి పుల్లయ్య గార్లను స్కూల్ హెడ్ మాస్టర్ దారా రాజేష్, మరియు ఉపాధ్యాయులు జి పార్థసారధి, ఎన్ నాగేశ్వరరావు, ఎం ఎ. భాస్కర రాజు , ఎ సునీత రాణి, జి ఫణి, విబి, రామారావు, కె సైదులు, ఎం నళిని, రంజిత్ కుమార్,లక్ష్మీరాణి, ముకుందరావు, ఝాన్సీరాణి, ఉపేందర్, నంధ్య, ఉషశ్రీ, రాజేశ్వరి, సిబ్బంది మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ విద్యార్థినిని ఆమె తండ్రి మేకల సైదులు ను అభినందించారు. ఇలాగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో నూటికి నూరుశాతం ఫలితాలను సాధించడమే గాక, ఏ పరీక్షలు, పోటీలు ఎదురైనా ఇలాగే ఉత్తమ ఫలితాలు సాధించాలని రాష్ట్రస్థాయిలో మన పాఠశాలను అగ్రస్థానంలో నిలపాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సహకరించిన జిల్లా టాలెంట్ పరీక్ష ఫోరం అధ్యక్షుడు చల్లగాని కృపాబాలానందం మరియు ప్రధాన కార్యదర్శి పాశం శ్రీనివాసరావు, కోశాధికారి జె. సురేష్, సలహాదారు డు టి. సుబ్బారావుల కు పాఠశాల తరపున ధన్యవాదముల తెలిపారు. అలాగే పేరుకు తగ్గట్టుగా జ్ఞానాన్ని సంపాదించిన జ్ఞానేశ్వరిజన్మనిచ్చినందుకుగాను తండ్రి సైదులును పలువురు అభినందించి ధన్యవాదాలు తెలియజేశారు.

## గౌరవ వేతనాలొచ్చేశాయ్



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పధకం నిర్వహాకుల కు గౌరవ వేతనాలను ప్రభుత్వం విడుదల చేసింది. నేలకొండపల్లి మండలం లోని 40 ప్రాధమిక పాఠశాలలు, 5 ప్రాధమికోన్నత పాఠశాలలు, 13, ఉన్నత పాఠశాలలో మొత్తం 101 మంది వంట నిర్వహాకులు పని చేస్తున్నారు. వీరికి ప్రతీ నెలా కేంద్ర ప్రభుత్వం పీయం పోషణ పధకం లో భాగంగా రూ.1,000, రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం రూ.2 వేల చొప్పున అందిస్తున్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం అందించాల్సిన బకాయిలు నవంబర్, డిసెంబర్ రెండు నెలల పెండింగ్ 101 మందికి రూ.2 వేల చొప్పున ఒక్కొక్కరికి రూ.4 వేల చొప్పున వారి ' -ఖాతాలో తాజాగ జమ అయ్యాయి. మొత్తం 4.04 లక్షలను పధకం నిర్వహాకుల ఖాతాలో జమయ్యాయి. కాగా జనవలి నెలకు సంబంధించిన కేంద్రం అందించే రూ.1,000 గౌరవ వేతనం ను ఈ నెల 5 తేదిన వారి ఖాతాలో జమ చేశారు. గతంలో వేతనాల కోసం కార్యాలయాల చుట్టూ కార్మికులు ప్రదక్షిణలు చేసే పరిస్తితి ఉంది. కానీ ప్రస్తుతం గౌరవ వేతనాలు నేరుగా వారి ఖాతాలలో జమ అవుతున్నాయి. గౌరవ వేతనాలు కార్మికుల జనవరి నెలకు సంబంధించిన వారి ఖాతాలో జమ చేసినట్లు నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు తెలిపారు.

## ఆశీర్వదించండి..అభివృద్ధి చేసి చూపిస్తాం

- **మధిర మున్సిపాలిటీ 20వ వార్డులో మార్నింగ్ వాక్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.**





**మధిర ప్రజా జ్యోతి:** మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు లో ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని 20వ వార్డు బొల్లెద్దు విజ య కుమారి కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుపైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు..గత పాలకుల అసమర్థత వల్లే అంతర్గత రోడ్లు అభివృద్ధి జరగలేదు అన్నారు..ఒక్క మట్టి రోడ్డు కూడా లేకుండా భట్టి విక్రమార్క గారు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.20 వార్డులో మార్నింగ్ వాక్ లో భాగంగా ప్రజలతో మమేకమై రాష్ట్ర గిడ్డంగుల సంస్థల చైర్మన్ రాయల నాగేశ్వరావు మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణా గుప్తా , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగా హనుమంతరావు దెందుకూరు సొసైటీ చైర్మన్ కోటా వెంకటకృష్ణ లతో కలిసి ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా 20వ వార్డులో ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీ లో పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గత రెండు సంవత్సరాల క్రితం ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజలను మరియు రైతులను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజా రంజక పాలనగా పేరు తెచ్చుకున్నదని అందుకు మధిర మున్సిపాలిటీ పరిధిలో 11వ తేదీన జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొల్లెద్దు విజయకుమారి ఎన్నికల గుర్తు హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బొల్లెద్దు రాజేంద్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు టివి రెడ్డి మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాలిక సురేష్ డివిజన్ ఇంచార్జ్లు పులిబండ్ల చిట్టిబాబు నెల్లూరి రవికుమార్ గౌర్రాజు శ్రీనివాసరావు మధుర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ ప్రతాలపు గోపి ఆదిమూల అరుణ నల్లపు శ్రీను సుందరమ్మ మేడేపల్లి అనిల్ మేజర్ గొర్రె మచ్చు లలిత కుమారి మునుగోటి వెంకటేశ్వర్లు జూపూడి వెంకటేశ్వరరావు దేవమణి టిడిపి మహిళా అధ్యక్షురాలు మేడిపల్లి రాణి కరివేద సుధాకర్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్ బోయపాటి వెంకటేశ్వరరావు శ్రీనిధి అనిల్ కుమార్ మాజీ కౌన్సిలర్ ఎర్రగుంట రమేష్ఐ ఎన్ టి యూ సి టౌన్ అధ్యక్షులు షేక్ బాజీ వెంకటరమణ నాయక్ మరియు డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభమైన డయాలసిస్ సేవలు



**మధిర ప్రజా జ్యోతి :** మధిర ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డిసిడిసి కిడ్నీ కేర్ డయాలసిస్ కేంద్రంలో సేవలు నేడు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ డయాలసిస్ కేంద్రం ప్రారంభంతో కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.ఈ కార్యక్రమానికి మెడికల్ సూపరింటెండెంట్ కె. అనిల్ కుమార్ డా. మల్లికార్జున్ రావు (ఎండి) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఆరోగ్యమిత్రా కే. రాఘవేంద్ర రావు, డయాలసిస్ కేంద్రం ఇన్‌చార్జ్ కే. వంశీ, రీజినల్ మేనేజర్ డి. శ్రీనివాస్ రావుతో పాటు ఆసుపత్రి వైద్యులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.ఈ డయాలసిస్ కేంద్రం ప్రారంభం వల్ల మధిర పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు సమయానుకూలంగా, విశ్వసనీయమైన వైద్య సేవలు అందనున్నాయని అధికారులు తెలిపారు. అలాగే మహిళలకు సంబంధించి గైనకాలజిస్ట్ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నారని, అవసరమైన శస్త్ర చికిత్సలు కాన్పులు చేస్తున్నట్లు వైద్యాధికారి అనిల్ కుమార్ తెలిపారు. పూర్తి స్థాయిలో ఆరోగ్య సేవలు ఆసుపత్రికి వచ్చే వారికి అందించడం జరుగుతున్నదని ప్రభుత్వాసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## 7వ వార్డులో దూసుకుపోతున్న టిడిపి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శీలం నర్సిరెడ్డి



**మధిర ప్రజా జ్యోతి:** మున్సిపాలిటీ మడుపల్లి 7వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శీలం నర్సిరెడ్డి మధిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు వివరిస్తూ మధిర మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రజలందరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు.ఈ కార్యక్రమం లో 7వ వార్డు ఇన్చార్జిలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## కృషి పట్టుదలతోనే లక్ష్యసాధన సులభం

- **ఎంఈఓ దుగ్గిరాల జయరాజు**



**కారేపల్లి, ఫిబ్రవరి7, ప్రజా జ్యోతి :** ప్రతి విద్యార్థి ప్రణాళికాబద్ధంగా కష్టపడి చదివితే జీవితంలో అనుకున్న లక్ష్యాలను సులువుగా చేరుకోవచ్చని సింగరేణి మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు అన్నారు.శనివారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో పాఠశాల ప్రత్యేక అధికారి జి. ఝాన్సీ సౌజన్య అధ్యక్షతన ఫేర్వెల్ డేను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ముఖ్య అతిథిగా హాజరై నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కన్న తల్లిదండ్రుల కలల సాకారానికి కృషి పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.భావి జీవితంలో చదువు ఎంతో ఉపయోగపడుతుందని అందుకే చదువు విలువ తెలుసుకొని ముందుకు సాగాలన్నారు.మండల స్థాయిలో ఇటీవల నిర్వహించిన తెలుగు ప్రతిభా పరీక్షలో పదో తరగతి విద్యార్థిని పి.హాసిని ద్వితీయ విజేతగా నిలువగా ఎంఈఓ నగదు బహుమతి తోపాటు సర్టిఫికెట్ ను అందజేసి సన్మానించారు.ఇటీవల జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్న పాఠశాల ప్రత్యేక అధికారి జి. ఝాన్సీ సౌజన్యను అభినందించి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం విద్యార్థులు పలు నృత్య ప్రదర్శనలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి ,ఝాన్సీ,కవిత,వసంత, మమత, సరిత,కృష్ణవేణి, అన్నపూర్ణ నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ అనసూర్యయమ్మ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని ఇనగాలి గ్రామంలోని బనిగళ్ళపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సహకారంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని సర్పంచ్ అనసూయమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యాధునిక పరికరాలతో మెరుగైన వైద్యం సదుపాయాలు కల్పిస్తున్నారని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు ఎంఎల్ హెచ్ పి రూప శ్రావణి మాట్లాడుతూ ఈ ప్రత్యేక వైద్య శిబిరానికి సుమారు 117 మంది చికిత్సలు నిర్వహించి వారిలో 96 మందికి బిపి మరియు షుగర్ పరీక్షలు చేసి మందులు అందించామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కొత్తపల్లి సుధాకర్ పంచాయతీ సెక్రెటరీ నరసింహారావు ఆశా వర్కర్లు కుమారి నాగమణి భాగ్యమ్మ మణి తదితరులు పాల్గొన్నారు.